# ప్రార్థించుటయందు పట్టుదల

## Persistence in Prayer

(పట్టుదల కలిగి ప్రార్థించుట) (యెడతెగక ప్రార్థించు) (ప్రార్థనయందు పట్టుదల)

**పాఠ్యోద్దేశము :** మార్పుచెందని విషయాలు మార్పుచేయడుటకు పట్టుదలగల ప్రార్థనా జీవితము ఎలా దేవుని వెంబడించగలదో చూపించుట

**లేఖనభాగము :** లూకా 11:5-13.

## ఈ రెండు ఉపమానములు చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

**స్థలము :** యూదయ ప్రాంతముకావచ్చును, లూకా 10:38

**సందర్భము :** యేసు శిష్యులలో ఒకరు ప్రార్థించుట బోధించమని అడిగెను. లూకా 11:1

**కాలము :** ఈ ఉపమానము ఆయన చెప్పునాటికి యేసుయొక్క పరిచర్యపని బాగుగా వ్యవస్థీకరించబడెను. ఆయన పండ్రెండు మందిని యెంపిక చేసుకొనెను మరియు డెబ్బది మందిని బయటకు పంపెను, లూకా 9:1, 10:1

**శ్రోతలు :** ఎప్పుడును తనను వెంబడించువారై యుండవచ్చును, లూకా 11:1

**లక్ష్యము :** ఈ పాఠము యొక్క శీర్షిక లక్ష్యమైయున్నది, లూకా 11:8-10.

**లేఖనభాగము :** లూకా 18:1-8.

**స్థలము :** యెరూషలేము ప్రాంతము. యేసు యెరూషలేమునకు వెళ్ళుచూ నుండెను. లూకా 17:11

**సందర్భము :** దేవుని రాజ్యము యెప్పుడు వచ్చునని పరిసయ్యులచే అడుగబడిన ప్రశ్నకు యేసు స్పందించెను వారు యేప్రశ్న అయితే అడుగుచున్నారో ఆప్రశ్న వాస్తవానికి వారు అడుగవలసిన ప్రశ్నకాదు అని యేసు చెప్పెను. ఆయన తమ దైనందిన జీవితము నందు దేవునిరాజ్య నియమములను అంగీకరించ వలెనని కోరుచున్నాడు. ఇంకను ముందుకు చూచిన, ఈ జీవనియయములచే జీవించని లోకమునందు ప్రజలతో సమస్యలను ఎదుర్కొనునప్పుడు దేవునిరాజ్య పౌరులు నాణ్యమైన జీవితమును కొనసాగించవలెను. యేసు, వారికొరకు తిరిగి వచ్చేంతవరకు ఇట్టిరీతిగా జీవించు చుండవలెనని కోరుచున్నాడు. క్రీస్తు రాకడ యెప్పుడు సంభవించునో వారు యెరుగరు. లూకా 17:20-37 చూడుము. ముందు చెప్పిన విషయము యొక్క వెలుగులో చూచిన, "వారు విసుగక నిత్యము ప్రార్థన చేయుచుండ వలెననుటకు ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను." లూకా 18:1.

**కాలము :** ఆయన తన్నుతాను లోక పాపములకొరకై అర్పించుకొనుటకు ముందు యేసుయొక్క బోధనా పరిచర్య లోని చివరి దినములైయున్నవి, లూకా 19:1.

**శ్రోతలు :** యేసు యొక్క శిష్యులు, లూకా 17:22.

**లక్ష్యము :** మన ఒకేఒక అవకాశము ప్రార్థించుట లేక విడిచిపెట్టుట అయినచోట క్రైస్తవులు మన జీవితములో సవాళ్ళను ఎలా ఎదుర్కొన వచ్చునో చూపించుట.

## ఉపోద్ఘాతము

సహజసిద్ధముగా సంభవించు సంఘటనలకు సర్వసాధారణముగా ఉపయో గించు జనరంజకమైన పదము "అదృష్టము". "దురదృష్టము" అనుపదము చెడుగా జరిగిన సంఘటనల యొక్క ఫలితమును వివరించు చున్నది. ఈ రెండు పదములు సంఘటనల ఫలితము వెనుక ఒకశక్తి వున్నదని ఆపాదించుటకు ఉపయోగించబడెను. ఇది మనకు తెలియన వ్యక్తి సంఘటనలను అదుపు చేయు చున్నాడని తెలుపుచున్నది. ఈ పదప్రయోగములను ఉపయోగించు అలవాటును నిశితముగా పరిశీలించిన దేవునిచే యేర్పాటుచేయబడిన ప్రకృతి నియమమునకు ఈ శక్తిని సర్వ సాధారణముగా మనము జతచేయుటైయున్నది. వాస్తవానికి, అదృష్టము అనగా ఆ పరిస్థితులలో దేవుడు సహకరించుచున్నాడు అని అర్థము. దురదృష్టము అనగా ఆ పరిస్థితులలో దేవుడు వ్యతిరేకముగా పనిచేయుచున్నాడు అని అర్థము. ఇది ఒక మంత్రతంత్రములాగ అనిపించుట మొదలుపెట్టినప్పటికీ, ఇది ప్రజల యొక్క జీవితాలను ప్రభావితము చేయుశక్తులను వివరించుటకు తరచుగా ఉపయోగించు తర్కమై యున్నది.

మనము యెదుర్కొను శక్తులను గూర్చి క్రైస్తవులు మెరుగైన అవగాహనను కలిగియున్నారు. ఖచ్చితముగా, మనము భూమిపై జీవించుచున్నప్పుడు మన అంతరంగమున వున్న వ్యక్తికొరకు జీవనియ మమును ఆయన వెల్లడిచేసినట్లుగానే ఈ ప్రపంచమును నియంత్రించు టకు మన ప్రభువు ప్రకృతినియమాలను యేర్పరచెను అని మనము అర్థము చేసు కొందము (యోహాను 1:1-4). అదృష్టము అనుపదము హాస్యానికి మరియు ఆకతాయితనానికి సరిపోవు భాషయై యుండవచ్చును, కాని వాస్తవానికి ప్రపంచము యొక్క కార్యములను వివరించుటకు మరింత యోగ్యవంతమైన పద ములను ఉపయోగించవలసిన వారమై యున్నాము.

జీవనియమములను మార్చవలసిన అవసరతలేదని మనము ఖచ్చితముగా చెప్పగలము.అయితే, ఈ పాఠమునందు మనము ఆలోచించవలసిన ప్రశ్నయేమిటనగా, "ప్రకృతి

నియమములు లేదా వాటియొక్క ఫలితకారకము మార్పు చేయబడగలవా?" క్రైస్తవులు కొన్నిసార్లు సృష్టిని నియంత్రించు కారకములను మార్చమని దేవునిని అడుగుటకు సంకోసించుదురు - అందుచేతనే మనము "అదృష్టము కలుగును గాక" అని చెప్పుదుము. కొంతమంది మతపరమైన వ్యక్తులు సమయము వచ్చునప్పుడు దేవుడు తన ఉనికిని ఋజువు చేసుకొనుటకు ప్రకృతి నియమమును మార్చునని భావింతురు. అందుచేతనే, మనము ఒకవైపు ఆకర్షణీయమైన ఆలోచనను కలిగి యున్నాము మరియు మరియొక ప్రక్క వ్యతిరేకముగ ఆలోచించుచున్నాము. ఇప్పటికి ఈ ప్రశ్న ఆలాగుననే వుండిపోయెను, "మార్పుచేయబడని దేవుడు పరిస్థితులను మార్చునా?" అవును, దేవుడు ప్రకృతి నియమములను పెంతెకోస్తునాడు పరిశుద్ధాత్ముడు దిగుటకు పూర్వము మార్పుచేయుచుండెను.

*ఆ దినములలో హిజ్కియాకు మరణకరమైన రోగము కలుగగా, ఆమోజు కుమారుడును, ప్రవక్తయైన యెషయా అతనియొద్దకు వచ్చి - నీవు మరణమవుచున్నావు, బ్రతుకవు నీవు, నీయిల్లు చక్కబెట్టుకొనుమని యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పగా... - నీవు తిరిగి నా ప్రజలకు అధిపతియైన హిజ్కియా యొద్దకుపోయి అతనితో ఇట్లనుము - నీ పితరుడైన దావీదునకు దేవుడగు యెహోవా నీకు సెలవిచ్చునదేమనగా - నీవు కన్నీళ్లు విడచుట చూచితిని నీ ప్రార్థన నేనంగీకరించియున్నాను నేను నిన్ను బాగుచేసెదను మూడవదినమున నీవుయెహోవా మందిరమునకు ఎక్కిపోవుదువు.*

*ఇంక పదునయిదు సంవత్సరముల ఆయుష్యము నీకిచ్చెదను మరియు నా నిమిత్తమును, నా సేవకుడైన దావీదు నిమిత్తమును ఈ పట్టణమును నేను కాపాడుచు, నిన్నును ఈ పట్టణమును అష్షూరురాజు చేతిలో పడకుండా నేను విడిపించెదను. 2 రాజులు 20:1,5,6.*

అపొస్తలుల కార్యగ్రంథములో నమోదు చేయబడినట్లుగా తన సంఘమును యేసు కట్టుచున్నప్పుడు, అనేకసార్లు ప్రకృతి నియమమును పరిశుద్ధాత్ముడుఖచ్చితముగా మార్చెను. మన పక్షముగా ప్రకృతి నియమమును మార్చమని మనము దేవునిని అడుగుదుము గనుక మనము "ఆత్మీయ వరముల యుగము"నందు ఇంకను వున్నామని నమ్ముచున్నామని అది తెలియజేయుట లేదు. నిరంతరము ఆశావాదులుగా నుండునట్లు యేసు మనకు బోధించెను. దేవునియందు విశ్వాసముంచుట అనగా దేవుడున్నాడని నమ్ముట, మరియు తన్ను వెదకు వారికి ఫలము దయచేయువాడని నమ్ముటైయున్నది (హెబ్రీ 11:6). దేవునియొక్క బహుమానములు ఇప్పుడే అనుగ్రహించుటకు అందు బాటులోవున్నవి. కొన్ని సందర్భములలో ఆయన ప్రకృతిని నియమములను "కొద్దిగా మార్చవలసి" రావచ్చును.

## పాఠము

"అర్థరాత్రి వచ్చిన స్నేహితుడు" అని సుపరిచితమైన యేసుయొక్క ఉపమానము క్రైస్తవులకు శక్తివంతమైన పాఠమును బోధించును. ఇది ప్రత్యేకించి మనలో నిరాశ వాదులుగా వుండునట్లు చేయబడ్డవారికి అత్యంత విలువైనది. మనము ప్రార్ధించుట యందు యెడతెగక వుండినట్లయితే మన భారములను దేవుడు విడిపించునని యేసు సూచించుచున్నాడు. "అడుగుడి మీకియ్యబడును" అని యేసుచెప్పెను. అయినప్పటికీ, మనము ప్రార్ధించుటయందు మాత్రమే యెడతెగక వుండకూడదు. క్రైస్తవులు వెదుక వలెను మరియు తట్టవలెను. మనము దేవుని కుమారులుగా మనలను మనము వృద్ధి పరచుకొనుటకు మార్గములను వెదుకవలెను. మనము దేవుని నిమిత్తమై "ఉప్పు మరియు వెలుగు"గా నుండుటకు అవకాశమిచ్చు ద్వారములను తట్టవలెను. యేసు చెప్పిన దానిప్రకారము పరిశుద్ధాత్మ సహవాసము మరియు నడిపింపు లేకుండ సఫలము చెందుదుమని మనము ఆశించలేము. యోహాను 7:37-39; అపొ. కార్య. 5:32; గలతి 4:4-7, 5:16-18 చూడుము.

*కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి యీవులనియ్య నెరిగి యుండగా పరలోక మందున్న మీతండ్రి తన్ను అడుగు వారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను. లూకా 11:12,13.*

ఆయన సహవాసము కొరకై మన ప్రార్థనలకు దేవుడు సమాధానమిచ్చునప్పుడు మన జీవితములోని ఎన్ని అక్కరలు తీర్చబడెను అనునది అప్రస్తుత మైయున్నది. పరిశుద్ధాత్ముడు మరియు విశ్వాసముగల క్రైస్తవుడు సఫలము చెందు జట్టుయై యున్నారు. క్రైస్తవులు నిరాశవాదులుగా వుండి, అదే సమయములోపరిశుద్ధాత్మతో సహవాసము కలిగి వుండలేరు. (2 కొరింథి 13:14). దేవుని సహవాసమును వెదకుటను కొనసాగించు క్రైస్తవులకు పరిశుద్ధాత్మను దేవుడు ఇచ్చును. "తిరిగి జన్మించిన" ప్రజలందరు పరిశుద్ధాత్మ యొక్క వాగ్దానమును కలిగియున్నారు (అపొ. కార్య. 2:38,39). అయినప్పటికీ, మనము ఆయన యొక్క సహవాసమును అనుభవించ వలెనని మనయొద్ద నుండి స్పందన అవసరమై యున్నది అని మన పాఠ్యాంశము నందలి యేసు బోధలలో మనము చూడగలము.

మన జీవితములో అనేక సమస్యలను మనము యెదుర్కొని, తట్టుకొని నిలబడి మరియు జయించి ఆత్మీయముగా వృద్ధిచెందు మన కార్యక్రమమునందు దేవుని ఆత్మ మరియు యేసుక్రీస్తు మనతో జతకూడినప్పటికి, మనము అడుగుట, వెదకుట మరియు తట్టుటయందు పట్టుదల కలిగి యుండవలెను (1 యోహాను 3:23,24). మనకు అవసరమని మనము వేటిని భావింతుమో వాటిని మనము దేవుని అడుగు దుము. మనకు యేమి అవసరమని ఆయన యెరుగునో వాటిని మనకు ఇచ్చును.

*మీలో తండ్రియైనవాడు తన కుమారుడు చేపనడిగితే చేపకు ప్రతిగా పామునిచ్చునా? గుడ్డునడిగితే తేలునిచ్చునా? లూకా 11:11*

కొన్నిసార్లు మనము తప్పుదాని కొరకు అడుగుదుము మరియు వేటినీ పొందము (1 యోహాను 5:14). కొనన్నిసార్లు మనము నిత్యత్వమును పొందవలసి యుంటుండగా భౌతిక సంబంధమైన

వాటి కొరకు అడుగుదుము. నిషేదించబడిన దానికంటె పరిశుద్ధమైన వాటికొర్కైన మన అభ్యర్థనను వినుటకు దేవుడు ఎంతో సంతోషించును. వృద్ధులమైన మనము, ఆయన మహిమగల నూతన శరీరమును మనకు ఇచ్చుటకు ఎదురు చూచుచుండగా, మన పాతగిలిపోయిన శరీరములను బాగుచేయు మని ప్రేమగల మన పరలోకపు తండ్రిని అడుగుదుము (1 కొరింథి. 15:42-44). యవ్వనస్తులు సాంఘికపరమైన ఉన్నత సంబంధ బాంధవ్యాల కొరకు కొరకు అడుగుదురు, వెదకు దురు మరియు తట్టుదురు. వారు దేవత్వమునందలి ఒక వ్యక్తిని, తాము సాధించు పనిలో ఉ పయోగించు కొనియుండి యుండెడివారు. మనము అడుగకపోవుట వలన మనము పరిశుద్ధాత్మ సహాయమును పొందలేకపోదుము. సంతోషముగా నుండుటకు మన మానసిక స్థితియైయుండగా భౌతిక సంబంధమైన సమస్యలు సాధారణముగా మన సంతోషమునకు ఆటంకము కాదు. కొంతమంది ప్రజలు ఎన్నడు సరిపడు ధనమును లేదా మంచి ఆరోగ్యమును కలిగియుండరు, అయినప్పటికి వారు సంతోష కరమైన జీవితమును జీవింతురు. వారు మంచి (శ్రేష్టమైన) మానసిక మరియు ఆత్మీయ వైఖరిని కలిగియున్నారు.

ఒక క్రైస్తవుడు "ప్రార్థనలో అడుగునవి" యేసు యోహాను సువార్త పదిహేడవ అధ్యాయము నందు పలుమారులు ఉపయోగించిన మూడు అంశములను తప్పక కలిగి యుండవలెను. యేసు మొదట తన పరిస్థితిని ఎట్లు వివరించెనో దయచేసి మొదటి మరియు రెండవ వచనములలో గమనింపుము, "తండ్రీ, నా గడియ వచ్చి యున్నది," అప్పుడు ఆయన తన అక్కరను తెలియజేసెను, "నీ కుమారుని మహిమ పరచుము," చివరగా తన ఇబ్బందికి సంబంధించి తను పొందబోవు సహాయముతో ఆయన యేమి చేయవలెనని సంకల్పించెనో ఆయన దేవునికి చెప్పెను - "నీ కుమారుడు నిన్ను మహిమపరచునట్లు" అని చెప్పెను. యేసు తన ప్రార్థన అంతటి యందు ఈ మూడు అంశముల నియమమును పునరావృతము చేసెను.

ఒక దానిని గూర్చి అడుగుటకు యేర్పాటు చేసుకున్న క్రైస్తవులు దేవుని సన్నిధిలో తమ పరిస్థితిని విశ్లేషించుకోవలసిన అవసరతయున్నది. ఇది అభ్యర్థించు ప్రార్థనా పద్ధతిలో మొదటిమెట్టు. మన సమస్యేమిటో మనకు అవగాహన లేకపోతే దేనికోసం అడుగవలెనో మనకు ఏలాగు తెలియును? తరువాత మనము చేసుకోలేని వాటికొరకు దేవునిని మనము వినయంతో అడుగవలెను ఏమైనప్పటికీ, అది జరుగవలెనని మనము అడుగవలెను. చివరగా, ప్రస్తుత పరిస్థితిలో ఆయనను మహిపరచుటకు ఆయున మనకు అనుగ్రహించు దానిని ఎట్లు ఉపయోగించుటకు మనము ఉద్దేశించితిమో మనము దేవునికి చెప్ప వలయును. ఇది క్రైస్తవులు తప్పుడు అభ్యర్థనలు చేయకుండ ఎట్లు ఆపుతుందో మనము అర్థము చేసుకోగలము. కొన్ని సందర్భములలో, విశ్లేషించు ప్రక్రియలో మన సమస్యలకు పరిష్కారమును కనుగొందుము. మన ప్రార్థన లన్నియు అభ్యర్థించు ప్రార్థనా విధములై యుండరాదు. 1 తిమోతి 2:1 చూడము.

క్రైస్తవులు కొన్నిసార్లు తమకు కలిగిన భౌతికమైన ఒత్తుడిలనుబట్టి నిశ్శత్తువ కు గురియగుదురు. దేవుడు మన భౌతికశ్రమల నుండి విడుదల చేయవలెనని అనుకోక పోవచ్చును. ఆయన ఎప్పుడును మన మానసిక వాతావరణమును పరిశుద్ధాత్మ సహవాసముతో విశాలపరచుటకు సిద్ధముగా నున్నాడు. సంతోషకరమైన మరియు ఉపయోగకరమైన జీవితము కొరకు ఆరోగ్యకరమైన మానసిక స్థితి లేని మంచి భౌతిక వాతావరణమును కలిగియుండుట నిరుప యోగము. పరిశుద్ధాత్మని యొక్క ఉ నికి మన భౌతిక ఆశీర్వాదముల కంటే ఎక్కువగా మన మానసిక స్థితి కొర్కై అనేక కార్యములను చేయును. పరిశుద్ధాత్మతో సహవాసము కలిగివుండి దీర్ఘకాలము అనా రోగ్యముతో వున్న క్రైస్తవుడు సంతోషముగా నుండును (రోమా 8:10,11). మనము కలిగివున్న బాధలతో మనము వ్యవహరించు తీరు సంఘమునకు మరియు మన కుటుంబములకు శక్తిగల సువార్తను తయారుచేయును.

యేసు, లూకా 18:1-8 వ॥ల యందు చెప్పిన ఉపమానమును బట్టి క్రైస్తవులు మార్పు చేసు కొనుటకు దేవునియొక్క సహాయము కావలసియున్న మరొక అంశము కలదు. ఈ విషయంలో శ్రమలు ఇతరుల యొక్క అన్యాయమును బట్టి వచ్చెను. మనము ఈ లోకపరిధిలో సంపూర్ణమైన న్యాయము దొరుకునని ఎదురుచూడవలదు. మనము దేశము యొక్క చట్టములను మరియు నియమములకు విధేయత చూప వలెనని పరిశుద్ధాత్ముడు మనకు బోధించుచున్నాడు. వారియొక్క న్యాయాధిపతులు నీతిలేని వారైనప్పటికీ ఆయన వారిని గుర్తించుచున్నాడు. రోమా 13:1-6 చూడుము. కొరింథు సంఘమునకు పౌలుచేసిన హెచ్చరికలో ఈ లోకమునందలి న్యాయవ్యవస్థ "దైవికముకాదు" అని వివరించబడెను (1 కొరింథి. 6:1-7).

మనకు అన్యాయము చేయబడుతుందని మనము కనుగొనినప్పుడు, అది మన యొక్క క్రీస్తు - సారూప్యతకు ఒక పరీక్షఅవును. యేసుచే వుంచబడిన మాదిరిని మనము పాటించుచున్నామో లేదో మనము చూచుకొనవలెనని పేతురు హెచ్చరించు చున్నాడు. మన నీతిగల ప్రవర్తనకు శ్రమలు ఫలితముగా వచ్చినప్పటికి, మనము యదార్థముగా ప్రవర్తింపవలెను.

*దేవుని చిత్తమాలాగున్నయెడల కీడుచేసి శ్రమపడుటకంటే మేలుచేసి శ్రమపడుటయే బహుమంచిది. ఏలయనగా మనలను దేవుని యొద్దకు తెచ్చుటకు, అనీతిమంతుల కొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీరవిషయములో చంపబడియు, ఆత్మ విషయములో బ్రతికింపబడి, పాపము విషయములో ఒక్కసారే శ్రమపడెను.*

*1 పేతురు 3:17,18.*

కొన్నిసార్లు క్రైస్తవులు నిజముగా శత్రువులైన వానియొక్క అధికారము క్రింద వున్నట్లు గుర్తింతురు. మనకు న్యాయము జరుగుతుందనుకొనుటకు ఎటువంటి ఆధారము లేకపోవచ్చును. యేసు రెండు ఎంపికలను మన కొరకు పేర్కొనెను.

*వారు విసుగక నిత్యము ప్రార్థన చేయుచుండవలెననుటకు ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను.*

*లూకా 18:1.*

మనము ఈ రెంటిలో ఒకటి ఎంచుకొను అవకాశము కలిగియున్నాము: మనము దేవునిని బాధనుండి విముక్తి కొరకు ప్రార్థింతుము, లేదా, మనము ప్రార్థించుటకు విసుగు కొందుము అనేక మంది దీనినే ఎన్నుకొందురు. మన విరోధికి వ్యతిరేకముగా మనకు మనమే పగను తీర్చుకొనుటకు ప్రయత్నింతుము. అయినప్పటికీ, అనేక కారణములను బట్టి, పగతీర్చుకొనుటను ఆయనకు విడచిపెట్టుమని దేవుడు మనలను అడిగెను (రోమా 12:19; యాకోబు 1:19-21). మనము ధైర్యమును కోల్పోకుండుటకు ఇది క్రైస్తవులకు ఒకే ఒక పద్ధతిని అనుగ్రహించెను. మనము ఎల్లప్పుడు దేవునికి ప్రార్థించుచుండవలెను. దేవుడు "తను ఎన్నుకొనిన వారికి న్యాయము తీర్చునని" మనము నమ్మగలిగినట్లయితే, మనము అధైర్యపడము.

కొన్ని సందర్భములలో దేవుడు తను ఎన్నుకొనిన వారి ప్రార్థనలకు న్యాయము తీర్చుటకు తీర్పుదినము వరకు వేచియుండును. మన ఈ అభయము, యోహానుకు ప్రకటన గ్రంథమును తెలియజేయుటలోని ముఖ్యమైన ఉద్దేశము ఇదైయున్నది. క్రైస్తవుల యొక్క వైఖరి ఈ విధముగా వుండవలెను, "ఎవడైనను చెవిగలవాడైతే వినునుగాక. ఎవడైనను చెరపట్టవలెననియున్న యెడల వాడు చెరలోనికిపోవును, ఎవడైనను ఖడ్గము చేత చంపినయెడల వాడు ఖడ్గముచేత చంపబడవలెను. ఈ విషములో పరిశుద్ధుల ఓర్పును విశ్వాసమును కనబడును" (ప్రకటన 13:10). న్యాయము జరుగుటకు ముందే యేసు తిరిగి రావచ్చును.

"న్యాయము కొరకైన మనప్రార్థనలకు దేవుడు సమాధానము చెప్పునా" అనునది ప్రశ్నకాదు, కాని "ఆయన తిరిగి వచ్చునప్పుడు మనలో విశ్వాసమున్నదని కనుగొనునా?" "దేవుడు వున్నాడు మరియు తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడైయున్నాడు," అనునది మన విశ్వాసమైనట్లయిన మనము అధైర్యపడక యుందుము. మనము ప్రార్థింతుము మరియు మార్పుచేయలేని వాటిని దేవుడు మార్చునని మనము నమ్ము దుము. ప్రస్తుత పరిస్థితులలో ఆయన చిత్తమును సాధించుటకు అవసరమైతే ఆయన ఇప్పుడు ప్రకృతి నియమమును మార్చగలడు. 1 యోహాను 5:13-17 చూడుము.

మన ఆతృత మన భౌతిక జీవితమును హరించి వేయుచున్నప్పటికిని న్యాయము కొరకై ఆతృతలేకుండ ఉండు మానవుడు సమస్యలతో ఉన్నాడు (యోహాను 2:17). మంచి జీవితమును జీవించుట కొరకమైన మంచి ఆతృతను మనము ఎన్నడు, ఎప్పుడు విడిచిపెట్టరాదు. (1 పేతురు 3:10-12).

> *ఆయన వారికి త్వరగా న్యాయము తీర్చును వారి విషయమే గదా ఆయన దీర్ఘశాంతము చూపుచున్నాడని మీతో చెప్పుచున్నాను. అయినను మనుష్య కుమారుడు వచ్చునప్పుడు ఆయన భూమిమీద విశ్వాసము కనుగొనునా?* — *లూకా 18:8*

## చర్చించుట కొరకైన ప్రశ్నలు

1. "అదృష్టము" మరియు "దురదృష్టము" అనుపదములు ఎందుకు క్రైస్తవులకు నీచమైన పదజాలములై యున్నవి?
2. ప్రకృతి నియమాల ఫలితములను మార్చుటకు దేవుని యొక్క చిత్తమునకు సంబంధించి మతపరమైన ప్రజలచే తీసుకొను రెండు పరస్పర విరుద్ధమైన నిర్ణయాలు కలవు. అవి యేమిటి?
3. పరిస్థితులను మార్చుటకు దేవునిని అంగీకరించునట్లు చేయుటకు ఆధునిక దినపు ఆకర్షణీయమైన ప్రదర్శనలలో పాల్గొనవలసిన అవసరతలేదని ఎట్లు నీవు తెలసికొందువు?
4. క్రైస్తవులు యేసు బోధలను పాటించినప్పుడు మనము ఎందుకు ఆశావాదులుగా నుండవలెను?
5. మనము అడుగుట, వెదకుట మరియు తట్టుట చేసిన తరువాత, యేసు ఒక ప్రత్యేకమైన సహవాసమును మనకు వాగ్దానము చేసెను. ఎవరితో మనము ఈ ఆశీర్వాదమును కలిగివుందుము?
6. మన బాధలను వహించునట్లు మాకు సహాయము చేయుము అనునది పైన పేర్కొన్న దానికి శ్రేష్టమైన జవాబు ఎట్లు అగును?
7. క్రైస్తవులందరు పరిశుద్ధాత్మను పొందుదురని వాగ్దానము చేయబడియుంటుండగా, ఆయనతో మరింత దగ్గర సహవాసము కొరకు ఎందుకు మనము ప్రార్థించవలెను?
8. లూకా పద్దెనిమిదవ అధ్యాయమునందలి యేసు ఉపమానము నుండి, దేవుని సహాయము కొరకు మనము ప్రార్థించవలసిన మరొక అంశము యేమైయున్నది?
9. సముచితమైన కాలపరిది, గతించిపోయిన తరువాత దేవుడు చర్య తీసుకోక పోయినట్లయితే మనకు అన్యాయము చేసిన వారి విషయములో మనము యేమిచేయవలెను?
10. మనకు అన్యాయము చేయబడినప్పుడు మనకు అందుబాటులోవున్న యేసు సూచించిన రెండు ఎంపికలు యేమైయున్నవి?